నేడు వైసిపి విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి - నరసన్నపేట

సిఎం జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో వైసిపి విస్తృతస్థాయి సమావేశాన్ని ఈనెల 21న నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నరసన్నపేటలోని ఎస్.వి.ఎల్.ఎన్ కళ్యాణ మండపంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే విస్తృతస్థాయి అత్యవసర సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, పార్టీ జిల్లా సమన్వయకర్త బొత్స సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని వైసిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జెడ్‌పి చైర్‌పర్సన్, డిసిసిబి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్లు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, బిసి కార్పొరేషన్ల చైర్మన్లు, ముఖ్య నాయకులు హాజరు కావాలని కోరారు.

అలలపై ఆరాటం...

పొట్టకూటికి పోరాటం

- కనిపించని కోల్డ్ స్టోరేజీలు
- మాటలకే పరిమితమైన జెట్టీలు
- సమస్యల సంద్రంలో మత్స్యకారులు
- నేడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

చేపల వేటకు సంద్రంలోకి వెళ్తే గానీ పూట గడవని పరిస్థితి మత్స్యకారులది. అలలకు ఎదురీదితేనే ఆ రోజు పొట్ట పోసుకునేది. ఉదయం ఇంటి నుంచి వేటకు వెళ్లిన తమ మగడు మళ్లీ ఇంటికి వచ్చే వరకు ఆ ఆలికి ఆకలి ఉండదు, కంటికి తీరం తప్ప మరేం కనిపించదు. అన్నీ సక్రమంగా జరిగితేనే వారికి బతుకు గడిచేది, లేదంటే అంతే సంగతి. ఇటువంటి నిత్య సంఘర్షణలతో మత్స్యకారులు కడలి తీరంలో సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. కష్టపడి వేట సాగించి చేపలు లభించినా కోల్డ్ స్టోరేజీలు లేకపోవడంతో తీరంలోనే తక్కువ ధరకు తెగనమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంది. కోల్డ్ స్టోరేజీలు, జెట్టీల ఊసే లేదు. ఇతర సౌకర్యాల సంగతి సరేసరి. మత్స్యకారుల సంక్షేమం మాటలకే పరిమితమైంది తప్ప చేతల్లో కనిపించడం లేదు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

ప్రజాశక్తి - కవిటి

రాష్ట్రంలోనే సుదీర్ఘ సముద్ర తీరం శ్రీకాకుళం జిల్లాలో ఉంది. 193 కిలోమీటర్ల పొడవున 11 మండలాల పరిధిలోని 104 గ్రామాల పరిధిలో తీరం విస్తరించి ఉంది. సుమారు 50 వేల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. వీరిలో 12 వేల కుటుంబాలు చేపల వేటే జీవనాధారంగా బతుకుతున్నాయి. పరోక్షంగా మరో 25వేల మందికి తీరమే జీవనాధారం. వీరితో పాటు జిల్లాలో సాంప్రదాయ మత్స్యకారులు మరో ఐదు వేల మంది వరకు ఉన్నారు. చెరువులు, నదీ పరివాహక ప్రాంతాల్లో వేట సాగిస్తూ జీవనం సాగిస్తున్న సాగిస్తుంటారు. ఏటా సుమారు రూ.150 కోట్ల విలువైన మత్స్య సంపద జిల్లా తీరంలో లభ్యమవుతున్నా, మత్స్యకారులకు మాత్రం వచ్చే ఆదాయం అంతంతమాత్రమే. రొయ్యలు, కలవలు, నెత్తళ్ల, చందువలు, కోనెం, వాలు చేపలు, కారలు, కానాగర్తలు వంటి చేపలు తీరంలో లభ్యమవుతున్నాయి.

పడవను ఒడ్డుకు తెస్తున్న మత్స్యకారులు

అధిక సంఖ్యలో వలసలు

కోల్డ్ స్టోరేజీలు లేకపోవడంతో చేపలను నిల్వ చేసుకునే సౌలభ్యం ఉండడం లేదు. ప్లాట్‌ఫార్మ్, జెట్టీల నిర్మాణం ఊసే లేదు. దీంతో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వేట సాగించి తెచ్చిన చేపలను భద్రపరుచుకునేందుకు, ఎండబెట్టుకునేందుకు సదుపాయం లేకపోవడంతో మత్స్యకారులు నష్టపోతున్నారు. తప్పని పరిస్థితుల్లో దళారులు ఎంతంటే అంతకే తెగనమ్ముకుంటున్నారు. మరోవైపు పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థ జలాలు సముద్రంలో కలవడంతో మత్స్య సంపద తగ్గుతోంది. దీంతో ఒక్కోసారి వేట నుంచి ఖాళీ వలలతో వస్తున్న పరిస్థితి జిల్లాలో ఉంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా నుంచి అధిక సంఖ్యలో మత్స్యకారులు చెన్నై, ముంబై, మంగుళూరు, మలిపి, గోవా తదితర ప్రాంతాలకు చేపల వేట కోసం వలసలు పోతున్నారు. మరికొందరు వేటను వదిలి ఇతర వృత్తుల వైపు మళ్లుతున్నారు.

కొరవడుతున్న ప్రభుత్వ నియంత్రణ

జిల్లాలో రాత్రి సమయంలో వేట నిషేధం. అదే సమయంలో చెన్నై, వైజాగ్, కాకినాడ నుంచి పెద్ద షిప్పుల్లో వచ్చి అటు రణస్థలం నుంచి ఇటు డొంకూరు వరకు మత్స్య సంపదను కొల్లగొడుతున్నారు. దీంతో జిల్లాలోని మత్స్యకారులు పూర్తిగా నష్టపోతున్నారు. పది రోజుల కిందటే చెన్నై నుంచి వచ్చిన షిప్పు కవిటి మండలం కపాసుకుద్ది తీరంలో వేట సాగిస్తుంటే, స్థానిక మత్స్యకారులు పట్టుకున్నారు. ఇటువంటి సంఘటనలు ఇటీవలి కాలంలో కోకొల్లలు. అంతేకాకుండా గత టిడిపి ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు వారి అవసరాల మేరకు వలలు, ఐస్ బాక్సులు, ఇంజిన్లు 50 శాతం రాయితీతో అందించేవారు. ఇది చిన్న మత్స్యకారులకు ఎంతో ఆసరాగా ఉండేది. ప్రస్తుతం ఈ కార్యక్రమం కూడా అటకెక్కింది.

ప్రభుత్వాలు మారినా మత్స్యకారుల స్థితిగతులు మాత్రం మారడం లేదు. ఎన్నికల ముందు ఓట్ల కోసం మత్స్యకారులకు పలు హామీలిస్తున్నా, అధికారంలోకొచ్చాక వారి జీవనభృతిని మెరుగుపరిచే ప్రయత్నాలు లేవు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉంటున్న వలసలను నివారించేలా, వారి వేటకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా చిత్తశుద్ధితో పనిచేసిన దాఖలాల్లేవు. ఇటువంటి పరిస్థితుల మధ్య నిత్యం సంఘర్షణలతో, కడలి అలల హోరుతో బతుకు నావ సాగిస్తున్న మత్స్యకారులు తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సిఎం టూర్ షెడ్యూల్ ఖరారు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఈనెల 23వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఈమేరకు ముఖ్యమంత్రి అదనపు పిఎస్ కె.నాగేశ్వరరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. 23న ఉదయం 8.50 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 9.45 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 9.55 గంటలకు విశాఖపట్నంలో హెలీకాప్టరులో బయలుదేరి నరసన్నపేట మండలం జమ్ము జంక్షన్‌లోని హెలీప్యాడ్‌కు 10.35కు చేరుకుంటారు. 10.45 వరకు ప్రజాప్రతినిధులను కలుస్తారు. అనంతరం అక్కడ్నుంచి బయలుదేరి రోడ్డు మార్గాన నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి 11 గంటలకు చేరుకుంటారు. పది నిమిషాల పాటు సర్వే స్టాల్స్‌ను సందర్శిస్తారు. 11.15కు సభా వేదిక వద్దకు చేరుకుంటారు. 11.20కు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రసంగిస్తారు. 11.45 వరకు అతిథుల ప్రసంగం, 11.45 నుంచి 11.55 వరకు ఇద్దరు జగనన్న భూహక్కు లబ్ధిదారులు మాట్లాడతారు. 11.55 నుంచి 12.40 వరకు ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. 12.40 నుంచి 12.50 వరకు ఐదుగురు లబ్ధిదారులకు జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలను పంపిణీ చేస్తారు. 12.55కు జూనియర్ కళాశాల నుంచి మైదానం నుంచి బయలుదేరి 1.05 గంటలకు జమ్ము జంక్షన్ వద్ద హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 1.05 నుంచి 1.20 వరకు స్థానిక నాయకులతో మాట్లాడతారు. 1.25 గంటలకు హెలీకాప్టరులో బయలుదేరి 2.05 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ్నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న అనంతరం సిఎం నివాసానికి 3.25 గంటలకు చేరుకుంటారు.

సిఎం పర్యటనా ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - నరసన్నపేట

ఈనెల 23న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌తో కలిసి ఆదివారం పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని సభా వేదికను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎస్‌పి జి.ఆర్ రాధిక హెలీప్యాడ్, పార్కింగ్, సభా స్థలాన్ని పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎఎస్‌పిలు కె.శ్రీనివాసరావు, టి.పి విఠలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎమ్మెల్యే కృష్ణదాస్

మత్స్య సంపద వృద్ధికి వినూత్న పద్ధతులు

- ఉప్పు నీటి బయో ఫ్లాక్ చెరువుల నిర్మాణం
- రిజర్వాయర్లలో చేపల పెంపకం ద్వారా లబ్ధి
- నదీ ముఖ ద్వారాల వద్ద పంజరాల ఏర్పాటు
- మత్స్యశాఖ ఇన్‌ఛార్జి జెడి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రధానమంత్రి మత్స్యశాఖ సంపద యోజన పథకం కింద చేపల తలసరి వినియోగం పెంపొందించేందుకు జిల్లాలో దీర్ఘకాలిక ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు మత్స్యశాఖ ఇన్‌ఛార్జి సంయుక్త సంచాలకులు పి.కె శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో మత్స్య సంపదను వృద్ధి చేసేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయన్నారు. సముద్ర తీరంతో పాటు రిజర్వాయర్లు, చెరువుల్లో చేపల పెంపకానికి వీలుందన్నారు. చేపల పెంపకంతో పాటు మార్కెటింగ్ అభివృద్ధికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పాలు, మాంసం తరహాలో చేపల విక్రయాలకు అవుట్‌లెట్లు నెలకొల్పడానికి వీలుందన్నారు. ఔత్సాహికులు ముందుకొచ్చి యూనిట్లను నెలకొల్పాలన్నారు. పలు అంశాలపై 'ప్రజాశక్తి' ముఖాముఖిలో వెల్లడించారు.



జిల్లాలో మత్స్యకారులకు ఎలాంటి ప్రయోజనాలు అందిస్తున్నారు?

జిల్లాలో 193 కిలోమీటర్ల పొడవున సముద్ర తీరం విస్తరించి ఉంది. తీరం వెంబడి 11 మండలాల్లో మత్స్యకారులు జీవిస్తున్నారు. సముద్రంలో వేట సాగిస్తూ లభ్యమైన చేపలను విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయంతో వీరు జీవనం సాగిస్తున్నారు. తూర్పు తీరంలో వేట సాగని రోజుల్లో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి ఇదే వృత్తిలో మత్స్యకారులు కొనసాగుతున్నారు. తీరంలో చేపల వేట సాగించుకునేందుకు అనువైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం యోచిస్తోంది. అందులో భాగంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముద్రంలో వేట సాగించే మత్స్యకారులతో పాటు ఇతర ప్రాంతాల్లో చేపల ఉత్పత్తికి అనువైన పరిస్థితులు కల్పించడమవుతోంది.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పిఎంఎంఎస్‌వై పథకం అమలు ఎలా ఉండబోతోంది? పనులు మొదలయ్యాయా?

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద లైవ్ ఫిష్, ఫ్రెష్ ఫిష్, రొయ్యలు, మేరినేటెడ్ అండ్ కుక్డ్ ప్రోడక్ట్స్ రిటైల్ అమ్మకం, స్నాక్స్, ఇన్‌స్టంట్ కుకింగ్ ఫుడ్స్ తయారీ, ఆన్‌లైన్ ద్వారా విక్రయాలు, పలురకాల రిటైల్ వ్యాపారానికి అనువుగా ప్రభుత్వం సాయం అందిస్తోంది. ఈ పథకం ద్వారా 2021-22 జిల్లాలో చేపల ఉత్పత్తి 1,68,870 టన్నులు కాగా, 2022-23 సంవత్సరానికి 1,70,896 టన్నులు లక్ష్యంగా నిర్ణయించడమైంది. జిల్లాలో చేపల తలసరి వినియోగం పెంచి, పలురకాల చేపల ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లకు గానూ జిల్లాకు ఈ ఏడాది రూ.7.37 కోట్ల రాయితీని కేటాయించింది. 40 శాతం ప్రభుత్వ రాయితీతో పాటు 60 శాతం లబ్ధిదారుని వాటాగా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.10.04 కోట్ల రాయితీ వస్తుంది.

ఉప్పునీటి బయోఫ్లాక్ చెరువుల నిర్మాణానికి ఎలాంటి సాయం అందిస్తున్నారు?

ఉప్పునీటి బయో ఫ్లాక్ చెరువుల నిర్మాణం, సాగు ఖర్చుకు యూనిట్ విలువ రూ.18 లక్షలు ఉంది. మహిళలకు రూ.10.80 లక్షల రాయితీ, పురుషులకు రూ.7.20 లక్షల రాయితీ ఇవ్వనున్నారు. జిల్లాలో మూడు యూనిట్లు నెలకొల్పడానికి వీలుంది. సముద్ర జలాల్లో నదీముఖ ద్వారాల వద్ద కేజెస్ ఏర్పాటు చేసి చేపల పెంపకం చేపట్టేందుకు ప్రోత్సహించడం జరుగుతోంది. యూనిట్ విలువ రూ.ఐదు లక్షలు కాగా ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు రూ.మూడు లక్షల రాయితీ, రూ.రెండు లక్షలు లబ్ధిదారుని వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. ఇతర లబ్ధిదారులకైతే రూ.రెండు లక్షల రాయితీ, రూ.3 లక్షల లబ్ధిదారుని వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. రిజర్వాయర్లలో కెజెస్ ఏర్పాటు చేయడంతో అటు చేపల పెంపకానికి ప్రోత్సహిస్తున్నాం. 13 చెరువుల్లో చేపల పెంపకానికి అనుమతించాం.

మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుచుకునేందుకు ఎలాంటి సహకారం అందిస్తున్నారు?

శ్రీకాకుళం నగర కేంద్రంగా రూ.1.27 కోట్లతో ఒక ఆక్వా హబ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. మూడు ఆక్వా హబల్‌ను జిల్లాలో ఏర్పాటు చేయడానికి అనుమతించింది. క్రమేపీ ప్రతి నియోజకవర్గంలో ఒక హబ్ చొప్పున ఏర్పాటు చేసుకునేందుకు వీలుంది. శ్రీకాకుళం నగరంలో అక్వా హబ్ కేంద్రంగా శ్రీకాకుళం, ఆమదాలవలస మున్సిపాల్టీలు, శ్రీకాకుళం రూరల్, ఆమదాలవలస రూరల్, ఎచ్చెర్ల, గార, నరసన్నపేట, పోలాకి, పొందూరు మండలాల్లోని 224 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో మినీ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లు ఏర్పాటు చేసేందుకు వీలు కల్పించాం. రూ.50 లక్షల వ్యయంతో జిల్లాలో ఒక వాల్యూ యాడెడ్ యూనిట్, రూ.20 లక్షలతో లైవ్ ఫిష్ వెండింగ్ యూనిట్లను ఐదింటిని, రూ.10 లక్షల వ్యయంతో 10 ఫిష్ కియోస్క్ యూనిట్లను, రూ.4 లక్షల వ్యయంతో 10 ఈ-వెహికల్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు

ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు

ప్రజాశక్తి - నందిగాం

ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేయడమే పినకాన కృష్ణమూర్తికి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని చిన్నలక్ష్మీపురం కూడలి వద్ద కీర్తిశేషులు పినకాన కృష్ణమూర్తి ఆరో వర్ధంతి సభను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్.షణ్ముఖరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. కృష్ణమూర్తి స్థూపానికి నివాళ్లర్పించిన అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. తన యావత్ జీవితాన్ని పేదలు, రైతులు, కూలీల సంక్షేమానికి, ప్రజా పోరాటాలకు అంకితం చేశారని కొనియాడారు. ప్రభుత్వ నిర్బంధాన్ని సైతం లెక్క చేయకుండా రైతాంగ, గిరిజన, కార్మిక హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు కోసం రైతుసంఘం ఆధ్వర్యాన ఉద్యమాలు చేపట్టారని గుర్తుచేశారు. కృష్ణమూర్తి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజన, రైతాంగ, కార్మిక హక్కులపై దాడికి పూనుకుంటోందని విమర్శించారు. గిరిజనులను కొండల నుంచి తరిమేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తోందన్నారు. జిల్లాలో సుమారు లక్ష మందికి పైగా గిరిజనులు ఉన్నారని, గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఐటిడిఎను ఏర్పాటు చేయాలన్నారు.

జిల్లాలో సుమారు లక్ష ఎకరాలకు పైగా పంట దోమపోటుకు గురైందని, నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ధాన్యం క్వింటాకు రూ.2,800 మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు మాట్లాడుతూ కృష్ణమూర్తి రైతాంగ సమస్యలపై జిల్లావ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేపట్టారన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు సత్తారు భాస్కరరావు, హెచ్.ఈశ్వరరావు, కొల్లి ఎల్లయ్య, బి.వాసు, పినకాన అజయ్ కుమార్ తదితరులు మాట్లాడారు. ప్రజా కళాకారులు చైతన్యవంత గీతాలను ఆలపించి ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో కింతల ధర్మారావు, పెద్దింటి లచ్చయ్య, ఎఐసిసి నాయకులు ఎన్.గోవిందరావు, జన్ని చిన్నారావు, జమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌స్టార్‌కు సైకత నివాళి



తెలుగు చలనచిత్ర చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని సృష్టించిన సూపర్ స్టార్ కృష్ణకు సైకత శిల్పి గేదెల హరికృష్ణ సైకత నివాళ్లర్పించారు. ఆమదాలవలస మండలం గాజులకొల్లివలసలో నట శేఖరుని సైకత శిల్పాన్ని చెక్కారు. చుట్టుపక్కల గ్రామస్తులు సైకత కృష్ణను తిలకించేందుకు వచ్చారు.

- ప్రజాశక్తి, ఆమదాలవలస

సందడిగా సాగర తీరం

ప్రజాశక్తి - నౌపడ, పోలాకి

జిల్లాలోని పలు తీర ప్రాంతాల్లో ఆదివారం పిక్నిక్ సందడి నెలకొంది. సంతబొమ్మాళి మండలంలోని భావనపాడు, పోలాకి మండలంలోని రాజారాంపురం, శ్రీకాకుళం రూరల్ మండలంలోని కుందువానిపేట, గణగళ్లవానిపేట తదితర చోట్ల యాత్రికులతో కోలాహలంగా మారింది. కార్తీక మాసం నాలుగో ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో యువత, మహిళలు, పిల్లలతో సాగర తీరం కిటకిటలాడింది. తీర ప్రాంతాల్లోని జీడి, సరుగుడు తోటల్లో పాటలకు నృత్యాలు చేస్తూ, పలు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. చిన్నా పెద్దా తేడా లేకుండా సముద్ర స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక పోలీసులు, మెరైన్ పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు.

పోలాకి : రాజారాంపురం సముద్ర తీరంలో స్నానాలు చేస్తున్న యాత్రికులు

ఆమదాలవలస పురపాలక సంఘం

రేఖా నెం. 312/2022-ఇ1, తేది: 19-11-2022

ఇ-ప్రొక్యూరుమెంటు టెండరు నోటీసు

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో "గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం"లో మంజూరైన పనులకు మరియు సాధారణ నిధుల పనులకు ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండరు కోరబడుచున్నవి.

A) గడప గడపకు మన ప్రభుత్వం హై-ఇంపాక్ట్ పనుల నిధుల యొక్క పనుల సంఖ్య :02		అంచనా కాంట్రాక్ట్ విలువ 4,58,583/-
1	బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ప్రారంభ తేది:	21-11-2022, ఉ. గం.11.00 లకు
2	బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ఆఖరు తేది:	28-11-2022, మ. గం.01.00 లకు
3	బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది:	28-11-2022, మ. గం.03.00 లకు
4	ప్రైస్ బిడ్ తెరుచు తేది:	28-11-2022, సా. గం.04.00 లకు

ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో సంబంధిత విభాగ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమిషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.P. 19/2022.

Between:
1)Potnuru Govindarao and anothers ....Petitioners.
And:
1)Varanasi Bangara Raju and 36 others. ...Respondents.

To

R1) Varanasi Bangara Raju, S/o late Govindarajulu, Gudem village, Srikakulam Mandalam and District.

R2) Maddu Polamma, W/o Lakshmanarao, Dhammala Veedhi, Srikakulam Town and District.

R3) Korlapu Ramesh, S/o Anandharao, Dhammala Veedhi, Srikakulam Town and District.

R4) Muddada Polamma, W/o Lakshmanarao, Dhammala Veedhi, Srikakulam Town and District.

R5) Mylapalli Neelaveni, W/o Apparao, Neelammathalli Temple, Dhammala Veedhi, Srikakulam Town and District.

R6) Dhanalakshmi, D/o Sattamma, Near Marri Chettu, Dhammala veedhi, Srikakulam Town and District.

R7) Mosa Adilakshmi, W/o Gopalarao, Near Sulabh Complex, Dhammala veedhi, Srikakulam Town and District.

R8) Andhavarapu Sridevi, W/o late Gopi, Thotaveedhi Junction, Gujarathipeta, Sri;akulam -:d District.

R9) Pukkalla Raja, S/o Satyam, H.No.16-9-108, Fazulbegpeta, Srikakulam Town and Disirict.

R10) Muddada Srinivasarao @ Padmalaya Srinu, S/o Not Known, Rythubazar Junction, Srikakulam Towri and District.

R11) Sakalabattula Santharao, S/o Not Known, Porp., of Sri Rama Department Stores, Near Rythu Bazar, Srikakulam Town and District.

R12) Maddila Vijay, S/o Srirama Murthy, Perlavari Street, Pandumpullala Junctior, Srikakulam o ,Vn and District.

R13)Korada Chantibabu, S/o late Ramanayya. Near Neelamma Temple, Pedda Baratam Street, Srikakulam Town and District.

R14) Bantupalli Satyavathi, W/o Raju, -Mandala Street, Srikakulam Town and District.

R15) Varanasi Nagesh, S/o Ramachandrarao, Subbalaxmi Apartments, Mondeti Street, Srikakulam Town and District.

Cont..2..

R16) Jami Anandarao, S/o Not Known, Porp., of Venkata Kameswari Rice Mill, DCMS Colony, Rythu Bazar Junction, Srikakulam Town and District.

R17) Jami Suryarao, S/o Not known, Pop., of Dhanalaxmi Rice Shop, Kaspa Veedhi, Market Road, Srikakulam Town and District.

R18) Potnuru Sriniavasarao @ Bellam Srinu, S/o Varahalarao, Market Road, Potti Sriramulu Market, Srikakulam Town and District.

R19) Korada Govinda, S/o late Adinarayana, Porp., of Suryachandra Enterprises, Kai Veedhi, near Fish Market Gate, Srikakulam Town and District.

R20) Varanasi Murali, S/o late Prasad, Bodemma Kovila Junction, Beside Sachivalayam, Etcherla veedhi, Srikakulam Town and District.

R21) Jami Gangaraju, S/o late Ramanayya, Ramamandhiram Line, Manguvarithota, Srikakulam Town and District.

22) K. Kami Reddy, S/o Not Know, Finance Office, Chinna Baratam veedhi, Srikakulam Town and District.

R23) S. Venkata Gopi, S/o late Thavitayya, Dandi Street, Srikakulam Town and District..

R24)Satyanarayana Reddy, S/o Not Known, Finance Office, situated at Koyyana Kannayyavari veedhi, Arasavilli, Srikakulam Town and District.

R25) Baratam Bhaskararao, S/o Not Known, Patrunivalasa village, Srikakulam Mandalam and District.

26) Sakalabattula Govindarao, S/o Vishnumtnihy, Plot No: 13, Majors Colony, Patrunivalasa village, Srikakulam Mandalam and District.

R27) Thangudu Vasudevarao, S/o Not Known, Challapeta village, Gara Mandalam, Srikakulam District (Mobile No: 9908660359).

R28) Potnuru Srinivasarao, S/o Govindarao, Gorlevanipeta village, Gara Mandalam, Srikakulam District.

R29) Thandra Hari, S/o Not Known, Prop., of Appannamma Modern Rice Mill, Kotharoad Junction, Srikakulam Town and District.

R30) Jami Nagesh, S/o Not Known, Kalivaratr, village, Amadalavalasa Mandalam, Srikakulam District.

R31) Gangu Ramana, S/o Not Known, Prop., of S.K.R.Rice Mill, Ponnada village, Etcherla Mandalam, Srikakulam District.

R32) Potnuru Saraswathi, W/o Asrirappadu, Ambedkar Nagar, Mala Muddada village, Etcherla Mandalam, Srikakulam District.

R33) Aravala Rajannaidu, S/o Not Known, Pothayyavalasa village, Narasanappeta Mandalam, Srikakulam District.

R34) Vakakcharla Bharathi, W/o Not known, Prop., of VMR Rice Industry, Anthakapalli, resident of Door No: 102-14, Anthakapalli village, Rajam Mandalam, Srikakulam District.

R35) Voonna Sudharshanarao, S/o Not Known, Prop., of Kalki Kameswari Modern Rice Mill, L.N.Peta village and Mandalam, Srikakulam District.

R36) T.S.Prabhakararao, S/o Not Known, Prop., of Venkatewswarara Traders, Peddapurarn village and Mandalam, East Godavari District.

R37) Baratam Murali Krishna, S/o late Kurmayya, Etcherla veedhi, Srikakulam Town and District.

GENERAL NOTICE

Take notice that the insolvency petition filed by the above named petitioner is posted for hearing **at 10-30 A.M. on 13-12-2022** before the Honourable Principal Senior Civil Judge Court, Srikakulam, and if you want to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause the matter will be decided in your absence and expartee.

(A ORDER OF THE COURT)

Chigurupalli Rama Mohan, Advocate,
Dhavala Colony,
G.T.Road,
Srikakulam Town & District.
Cell: 9440116221, 8341023288.

శ్రీకాకుళం అర్బన్ : బహుమతులను అందజేస్తున్న సువర్ణ

టెక్కలి రూరల్ : బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

పలాస : బహుమతులను అందజేస్తున్న ఎంపిడిఒ రమేష్‌నాయుడు

నౌపడ : మాట్లాడుతున్న మాజీ సర్పంచ్‌లు

లోలుగులో బహుమతులను అందజేస్తున్న జెడ్‌పిటిసి కాంతారావు

కవిటి : బహుమతులతో విద్యార్థులు

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

పొందూరులో రామచంద్రరావు దంపతులను సన్మానిస్తున్న జగన్నాథం

రణస్థలం : బహుమతులను అందజేస్తున్న ఎస్ఐ ఉమామహేష్

పోలాకి : బహుమతులను అందజేస్తున్న సర్పంచ్ రమణమ్మ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ అధ్యక్షతన ఆదివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ రిజిస్ట్రార్ గుంట తులసీరావు, వైసిపి సంయుక్త రాష్ట్ర కార్యదర్శి సువ్వారి గాంధీ, శ్రీకాకుళం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి పాల్గొన్నారు. విద్యార్థులు రోజూ గ్రంథాలయాలకు వెళ్లి అందులోని పుస్తకాలు, దినపత్రికలను చదుకుని మీ భవిష్యత్‌కు మంచి ప్రణాళికలు వేసుకుని, మీరు అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలని అన్నారు. జయంతి మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలన్నారు. అలా చేయడం వల్ల పరిజ్ఞానం పెంచుకుని ఉన్నతమైనస్థాయి వెళ్తారన్నారు. గాంధీ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మంచి నడవడికతో, ఆలోచనలతో ముందుకెళ్లాలన్నారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాల ఆవరణలో సరస్వతిదేవి విగ్రహం లేనందున ఆ విగ్రహాన్ని వారి తల్లి జ్ఞాపకార్థంగా బహుకరిస్తానని చెప్పారు. తులసీరావు మాట్లాడుతూ చదువుతో పాటు ఇతర పుస్తకాలూ చదవాలన్నారు. విద్యార్థులకు గ్రంథాలయాల అవసరం ఎంతో చెప్పడమే ప్రస్తుత మన ఉద్దేశమన్నారు. చదువులకు సంబంధించిన గ్రంథాలయం మీ జ్ఞానాన్ని పెంచుతుందన్నారు. అనంతరం ఈ వారం రోజులుగా నిర్వహించిన వారోత్సవంలో డ్రాయింగ్, వ్యాసరచన, డిబేట్, క్విజ్, రంగవల్లికలు, ఆటలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఉత్తమ గ్రంథ పాలకులకు సన్మానించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ ప్రతినిధి సువ్వారి సత్యనారాయణ, కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : గ్రంథాలు చదవడంలో జ్ఞానం పెరుగుతుందని ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయం 55 వార్షికోత్సవాలు ముగింపు కార్యక్రమాంలో పాల్గొని మాట్లాడారు. పుస్తకం ఒక మంచి మిత్రుడు, పుస్తకాలను పఠించడం అనేది ఒక గొప్ప అనుభూతి అన్నారు. గ్రంథాలయం పుస్తకాలు చదివి ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. గ్రంథాలయం, పుస్తకాల ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు తెలియజేస్తూ చదవాలి, వినాలి, విజ్ఞానం సంపాదించుకోవాలి అని తెలియజేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రోణంకి ఉమామహేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ పొన్నాన జనకమోహన్ (చంటి), ఎంపిపి ఆట్ల సరోజనమ్మ, కళింగ కోమటి మండల అధ్యక్షులు వారణాసి గోవిందరావు, ఎంపిటిసిలు వాకాడ శ్రీధర్, కూన పార్వతి, ఎంపిపి ప్రతినిధి ఆట్ల రాహుల్ కుమార్, వైసిపి మండల అధ్యక్షులు బగాది హరి, చింతాడ జీవన్, ఆదినారాయణ రెడ్డి, గ్రంథాలయం అధికారి సత్తారు రామారావు, సహాయకులు ఎస్.ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

కవిటి: ఇటీవల నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మల్లేశ్వరరావు, ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వరలక్ష్మి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పూర్ణచంద్ర బెహరా, బి.భాస్కరరావు, రామకృష్ణ, నాగమణి, వినోద్, వంశీ, లోకేష్, భరత్, రాహుల్, విక్రమ్ పాల్గొన్నారు.

జి.సిగడాం : వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వైసిపి మండల అధ్యక్షులు మీసాల వెంకటరమణ బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి కాయల రమణ, విశాఖపట్నం సిటీ రిజర్వ్‌డ్ ఎస్ఐ బొత్స వెంకటేష్, గ్రంథాలయ అధికారి వై.అమర్నాథ్, విఆర్ఒ భూపతి నర్సింగరావు, కెజిబివి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎపి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది దుర్గారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : ఇటీవల నిర్వహించిన రకాల పోటీల విజేతలకు ఉపాధ్యాయులు నరసింహదాస్, మాసుదేవరావు, గణపతి, లత, లక్ష్మి, భాగ్యలక్ష్మిలు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పూర్ణచంద్ర బెహరా పాల్గొన్నారు.

నందిగాం: స్థానిక శాఖ గ్రంథాలయంలో వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు తెంబూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కోరమాన బాలకృష్ణారావు, సర్పంచ్ ప్రతినిధి జె.జయరాం, ఎంపిటిసి ప్రతినిధి ఎ.విష్ణు, గ్రంథాయలాధికారి జి.భారతి బహుమతులను అందజేశారు.

రణస్థలం: ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఎఎస్ఐ ఉమామహేష్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి పి.వరలక్ష్మి, బిసి హాస్టల్ వార్డెన్ మీనాక్షి, కానిస్టేబుల్ కె.ఈశ్వరరావు, ట్వింకిల్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలాకి: వివిధ ఆటలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పోలాకి సర్పంచ్ మజ్జి రమణమ్మ, ఎంపిటిసి ప్రతినిధి తూలుగు అశోక్ కుమార్‌లు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.మానస, ప్రజా గ్రంథాలయ వ్యవస్థాపకులు తాడి యర్రయ్య, ఎల్.రాంబాబు, విశ్రాంతి గ్రంథాలయ అధికారి కె.బుచ్చిసుబ్రహ్మణ్యం, ఎల్.గౌరీశంకర్, వై.హరికృష్ణ, ఎన్.వల్లంనాయుడు పాల్గొన్నారు.

లావేరు : ప్రాథమిక స్థాయినుంచే విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు అన్నారు. వారోత్సవాల్లో భాగంగా లావేరు గ్రంథాలయంలో ఇటీవల నిర్వహించిన ఆటలు, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, సహాయకులు ఎ.గడ్డియ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని విశ్రాంతి ఉపాధ్యాయులు తేనెల మంగయ్య అన్నారు. మురపాక శాఖాగ్రంథాలయంలో ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పెయ్యిల లక్ష్మణరావు, గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, కెజిబివి సిబ్బంది ఎం.సూర్యకుమారి, సహాయకులు జి.షణ్ముఖరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన వారోత్సవాల ముగింపులో గ్రంథాలయాధికారి జి.బ్రమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ కాళ్ల సంజీవరావు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు డబ్బీరు ప్రదీప్, బోయిన కృష్ణారావు, చిగురువలస అప్పలస్వామి, బొమ్మాళి మోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలాస : విద్యార్థులు చదువుతోపాటు వ్యాసరచన, డ్రాయింగ్, వ్యక్తిత్వ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు అన్నారు. అనంతరం వ్యాసరచన, వ్యక్తిత్వ, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై.రాంబాబు, బి.మంగపతి పాల్గొన్నారు.

నౌపడ : నౌపడ శాఖాగ్రంథాలయంలో అధికారి బి.రూపావతి ఆధ్వర్యాన నౌపడ మాజీ సర్పంచ్‌లు వీరపల్లి రాజశేఖర్, పిలకా రవికుమార్‌రెడ్డి వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి రాములు, ఉపాధ్యాయులు జయకృష్ణ, వివేకానంద పాల్గొన్నారు.

ఆమదాలవలస : గ్రంథాలయాలతో విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని మున్సిపల్ మేనేజర్ బిసాయ్ అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, రంగవల్లికలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అన్నెపు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు టి.సూర్యనారాయణ, పి.మోహనరావు, సిహెచ్.రఘు రామస్వామి, పి.తేజాలక్ష్మి, గ్రంథాలయ సహాయకులు జయలక్ష్మి పాల్గొన్నారు.

పొందూరు : మండలంలో లోలుగు శాఖాగ్రంథాలయంలో లైబ్రేరియన్ యు.కళ్యాణి ఆధ్వర్యాన ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి లోలుగు లక్ష్మంనాయుడు, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ వీరాస్వామి, వైసిపి నాయకులు లోలుగు రామినాయుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గాంధీ, పొట్నూరు గుప్త, ఉపహార్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ అప్పారావు పాల్గొన్నారు.

పొందూరులో...

పొందూరు శాఖాగ్రంథాలయంలో లైబ్రేరియన్ పి.వి.భాస్కరరాజా ఆధ్వర్యాన ఇటీవల నిర్వహించిన పోటీల విజేతలకు సర్పంచ్ రేగిడి లక్ష్మి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నాటక రంగంలో విశిష్ట సేవలు అందించిన కొల్లి రామచంద్రరావుకు ఘనంగా పౌరసన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పొగిరి జగన్నాథం, కాళ్లకూరి శాంతారాం, కూర్మారావు, గోవిందరావు, వెంకటరావు పాల్గొన్నారు.

కొత్తూరు : స్థానిక గ్రంథాలయంలో ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ పి.కృష్ణవేణి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఎం.లాస్యశ్రీ, వి.నవదీర్, యు.జాహ్నవి, ఆర్.హేమశ్రీ, బి.హేమంత, బి.భార్గవి, పి.వనతి, పి.గజలక్ష్మి, పి.మనోజ్‌లు విజేతలుగా నిలిచారని గ్రంథాలయాధికారి టి.ఇందిర తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కలమట శ్రీరాములు, విడిసి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : స్థానిక శాఖాగ్రంథాలయంలో ఇటీవల వ్యాసరచన, వక్తృత్వ పోటీలో గెలుపొందిన విజేతలకు మాజీ ఎంపిపి మాడుగుల రామారావు, ఎంపిటిసి ప్రతినిధి జైమునిరావు, సర్పంచ్ ప్రతినిధి ఆర్.వాసు, గ్రంథాలయ అధికారి ఆర్.అనురాధ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వేణు, శంకర్, పవన్, మణి స్థానికులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : స్థానిక శాఖాగ్రంథాలయంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వజ్రపుకొత్తూరు ఎంపిటిసి ప్రతినిధి బమ్మిడి మోహనరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ అధికారి పోలయ్య, వజ్ర భాస్కరరావు, వంక మోహనరావు పాల్గొన్నారు.

జి.సిగడాం : విజేతలతో వెంకటరమణ

కొత్తూరు : బహుమతులను అందజేస్తున్న సర్పంచ్ కృష్ణవేణి

కోటబొమ్మాళి : బహుమతులను అందజేస్తున్న సర్పంచ్ సంజీవరావు

ఘనంగా 'బెల్ట్ గ్రేడింగ్' పోటీలు

రణస్థలం రూరల్ : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో రణస్థలం టైగర్ కరాటే అకాడమీ ఆధ్వర్యాన శ్రీకాకుళం గ్రాండ్ మాస్టర్ మార్షల్ ఆర్ట్స్ చీఫ్ కోచ్ రేగిడి దయామయి సారథ్యంలో బెల్టు గ్రేడింగ్ పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ బెల్ట్ గ్రేటింగ్ ప్రోగ్రాం రణస్థలం, లావేరు మండలాలు, చూట్టు పక్కల గ్రామాల నుంచి 50 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. వారి వారి సామర్థ్యంలో తమకున్న అర్హతకు తగ్గట్టుగా ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, పర్పుల్, బ్రౌన్ బెల్టులు సాధించారు. కరాటే, కర్రసాముతో అద్భుతమైన ప్రదర్శన చేశారు. కొండములగాంకు చెందిన కరాటే శిక్షకుడు లింగాల ఈశ్వరరావు ఈ విద్యార్థులకు కొన్నేళ్లుగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా దయమయితో పాటు ఎచ్చెర్ల అంబేద్కర్ యూనివర్సిటీ పీడీ మన్నేల శ్రీనివాసరావు, విద్య, ఆరోగ్య సేవా సంఘం అధ్యక్షులు ఇడదాసుల తిరుపతిరాజు, పైడిభీమవరం టైగర్ కరాటే అకాడమీ సింక సొంతోష్ కుమార్, నాటక కళరంగం అధ్యక్షులు బోనం గురుమూర్తిలు విద్యార్థులకు బెల్టలు, గుర్తింపు పత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సిమ్మారావు, షేక్ పర్వేజ్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

బెల్ట్, గుర్తింపు పత్రాలను అందుకున్న క్రీడాకారులు

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు

ప్రజాశక్తి- మందస

అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.సుదర్శనం అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో అంగన్వాడీ ప్రాజెక్టు మహాసభ యూనియన్ మండల అధ్యక్షులు కె.హేమలత అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిరక్షణ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలకు రూ.26 వేలు కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాడ్యూటీ, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిభారం పెరుగుతోందని, రాజకీయ వేధింపులూ ఎక్కువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాలే వీటన్నిటికీ సమాధానం చెబుతాయని పేర్కొన్నారు. అందుకు భవిష్యత్‌లో నిర్వహించనున్న పోరాటాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు అన్న పేరుతో సంక్షేమ పథకాలు కోత విధించడం సరికాదన్నారు. ప్రభుత్వ విధానాలపై ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కె.హేమలత, ఎన్.హైమావతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటి సభ్యులుగా జె.హేమావతి, పి.సునితపండా, ఎన్.తులసి, పి.రాజేశ్వరి, కె.ప్రభావతి, కె.హేమలత, ఎం.లీలారాణి, పుష్పలత, చంద్రకళ, ఉమ, మీనా, మమతతో పాటు మరో 28 మందిని కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుదర్శనం

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

సోంపేట: మండలంలోని పాలవలస జాతీయ రహదారి వద్ద ఆదివారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన తోట చంద్రావతి (30) మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు... పాలవలస సమీపంలోని తోటలో కర్రలు ఏరుకొని రోడ్డు దాటుతుండగా... కవిటి నుంచి పర్లాకిమిడి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న సింగ మండల్ అనే వ్యక్తికితో పాటు చంద్రావతికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108లో సోంపేట ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండ గా... పరిస్థితి విషమించి మార్గమధ్యంలో మృతి చెందింది. సింగమండల్‌ను మెరుగైన వైద్యం కోసం జిల్లా సర్వజనాస్పత్రికి రిఫర్ చేశారు. మృతురాలికి భర్త భాస్కర్, పిల్లలు హాసిని, అభి ఉన్నారు. తల్లి మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తు న్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుకున్నాయి. బారువ ఎస్ఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యాచకుడు...

నౌపడ : సంతబొమ్మాళి మండలం టెక్కలి-నౌపడ రహదారి మార్గం మరిడమ్మ తల్లి ఆలయం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతి చెందారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పేర్లు చెప్పలేని పరిస్థితి యాచకుడు కిశోర్ (43)ది. నౌపడలో పదేళ్లుగా బస్టాండ్‌లో ఉంటూ రహదారిపై తిరుగుతూ భిక్షాటన చేస్తూ జీవనం సాగించారు. హిందీ భాష మాట్లాడేవారని, ఆదివారం భావనపాడు పిక్నిక్ నుంచి వచ్చే వాహనం ఢీకొనంది. ఈ ప్రమాదంలో కిశోర్ అక్కడికక్కడే మృతి చెందారు. నౌపడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీని ఢీకొన్న వ్యాన్

ఆరుగురికి గాయాలు

లావేరు : మండలంలోని సుభద్రాపురం జాతీయ రహదారి కూడలి వద్ద ఉన్న వంతెనపై ముందు వెళ్తున్న లారీని వ్యాన్ ఢీకొని ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారు. విశాఖపట్నం జిల్లా యాండాడకి చెందిన అయ్యప్పస్వాములు ఆదివారం వ్యాన్‌లో శ్రీకూర్మం ఆలయానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా... లారీని వెనుక నుంచి వ్యాన్ బలంగా ఢీకొనడంతో నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో ఎస్.కిషోర్, డి.ప్రభాకర్, ఈశ్వరరావు, ఆనంద్, శ్రీనివాస్, అభిలాష్‌లు గాయపడ్డాడు. కిషోర్, ప్రభాకర్‌లు వ్యాన్ ముందు సీట్‌లో కూర్చోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వీరు కారులో చిక్కుకుపోవడంతో స్థానికులు శ్రమించి వారిని బయటకు తీసి 108లో జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు. లావేరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రిపోర్టర్‌కు...

పలాస: మండలంలోని సూదికొండ హుదూర్ భవనాల సమీపంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఐ న్యూస్ రిపోర్టరు పి.ఆంజనేయులు గాయపడ్డాడు. ఆదివారం ద్విచక్ర వాహనంపై పలాస నుంచి సూదికొండ వైపు వెళ్తుండగా ఒక్కసారిగా కుక్క అడ్డువచ్చింది. దీంతో సడన్ బ్రేక్ వేయడంతో కిందకు పడిపోయాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది పి.సత్యం, కె.శ్రీనివాసరావులు ప్రథమ చికిత్స అందజేసి పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

దువ్వాడ నోరు అదుపులో పెట్టుకోవాలి

మాట్లాడుతున్న రాము

టెక్కలి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడుపై ఆవాకులు చవాకులు మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తన నోరుని అదుపులోకి ఉంచుకుంటే మంచిదని టిడిపి కార్యదర్శి మామిడి రాము అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. టిడిపిపైన, అభివృద్ధి చేసే తమ నాయకులపై విమర్శలు చేస్తే ప్రజలు అంగీకరించరని అన్నారు. పార్టీ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడుని విమర్శిం చేస్థాయి దువ్వాడకు లేదన్నారు. ప్రజాస్వామ్య యుతంగా జరగబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఇష్టారాజ్యం గా దువ్వాడ మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. వ్యక్తిగత విమర్శలు మాని దమ్ముంటే టెక్కలి అభివృద్ధిపై మాట్లాడగలరా? అని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ నాయకులు తెలుగు యువత అధ్యక్షులు రెయ్యి ప్రీతీష్ చంద్, పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్, కోళ్ల కామేష్, మహిళా అధ్యక్షులు మెండ దమయంతి, బెహరా కాళీ, దల్లిప్రసాద్‌రెడ్డి, వడ్డెర సంఘ నాయకులు ముడిదాన ఆనంద్‌కుమార్, అభిలాష్, కిరణ్, రాజశేఖర్, మణి పాల్గొన్నారు.

వైసిపిలోకి పలువురు చేరిక

పార్టీ కండవ వేస్తున్న సాయిరాజ్

కంచిలి: మండలంలోని జాడపూడిలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి పలికిల జయరాం ఆధ్వర్యాన మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ సమక్షంలో పలువురు వైసిపి పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన జామి నూకయ్య, బి.చిన్నబాబు, శ్రీకృష్ణారావు, పి.చినబాబులతోపాటు సుమారు 50 మంది పార్టీలో చేరారు. వీరిని సాయిరాజ్ పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. సాయిరాజ్ మాట్లాడుతూ రోజు రోజుకూ ప్రజల్లో వైసిపికి ఆదరణ పెరుగుతుందనడానికి పార్టీలో చేరికలే నిదర్శనమన్నారు. అనంతరం మండలంలోని ఎస్.ఆర్.సి.పురం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి పైల దేవదాస్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రాందాస్, వైసిపి మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం, నాయకులు లడ్డు కేశవ్‌పాత్రో, గొనప సింహాచలం, పైల మోహనరావు, బి.వైకుంఠరావు, డి.ధర్మారావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి

ప్రజాశక్తి- పొందూరు

హేమలత (ఫైల్)

మండలం లోని తాడివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న కొమ్మన హేమలత (13) అనే విద్యార్థిని అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. విద్యార్థినికి మూత్రపిండాలు పాడవ్వడంతో శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, విశాఖపట్నంలోని కెజిహెచ్‌లో చికిత్సను అందించారు. అయినా ఫలితం లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మృతురాలికి తల్లిదండ్రులు ఉన్నారు. విద్యార్థిని మృతికి సర్పంచ్ తమ్మినైన మణెమ్మ, ఎంపిటిసి సువ్వారి దివ్య, ప్రధానోపాధ్యాయులు లఖినాన హేమనాచార్యులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తమ సంతాపాన్ని తెలిపారు.

బాణాంలో అన్నదానం

పొందూరు: మండలంలోని బాణాం గ్రామం పరిధిలోని త్రినాథ త్రివటి ధర్మక్షేత్రంలో కార్తీకమాసం నాలుగో ఆదివారం సందర్భంగా మహామేళా సమర్పణ, అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దశాబ్దాల క్రితం త్రినాథస్వాముల ప్రతిరూపమైన మూడు మర్రిచెట్లు ఒకే చోట సహజ సిద్ధంగా వెలిసి ఉన్న ఈ ప్రాంతంలో ఏటా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన యాత్రికులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న యాత్రికులు

వైసిపిలో గ్రూపుల గోల!

ఎవరికి వారే కార్యక్రమాల నిర్వహణ

ప్రజాశక్తి- ఆమదాలవలస

వైసిపి పార్టీలో రోజురోజుకూ గ్రూపుల గోల పెరుగుతున్నాయి. గడచిన సార్వత్రిక ఎన్నికల్లో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం 17 వేల పైచీలుకు ఓట్లతో భారీ ఘన విజయాన్ని సాధించారు. అప్పట్లో ఆయన గెలుపుకు సువ్వారి గాంధీ, చింతాడ రవికుమార్, కోట గోవిందరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డేపల్లి రమేష్ వంటి ద్వితీయశ్రేణి నాయకులు సీతారాం వెనుక ఉన్నారు. తర్వాత కాలక్రమేనా వీరంతా స్పీకర్‌కు దూరమయ్యారు. రానురానూ వీరంతా ఎవరికి వారుగా స్పీకర్ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ అవసరమైనప్పుడు వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. విభేదాలు ముదిరి కుమ్ములాటలు పెరిగి అసమ్మతి సెగలు రగులుతున్నాయి. ఆయన గెలుపునకు పని చేసిన నాయకులు... ఇప్పుడు ఆయనతో విభేదించి ఎవరికి వారు ఎమ్మెల్యే టిక్కెట్ల వేటలో పడ్డారు. తరచూ అధిష్టాన పెద్దలను కలుస్తూ నియోజకవర్గంలోని సమస్యలను జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు అక్కడకు చేరవేస్తున్నారు. నియోజకవర్గంలో ఎవరికి వారు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. పట్టణంలోని బొడ్డేపల్లిపేట రోడ్‌లో పొందూరు మండల నాయకులు సువ్వారి గాంధీ, ఆ పక్కనే ఆమదాలవలస నాయకులు చింతాడ రవికుమార్, మెయిన్ రోడ్‌లో మండల నాయకులు కోట గోవిందరావు కార్యాలయాలను ఏర్పాటు చేశారు. వీరు అక్కడి నుంచే కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాం నుంచి పొందూరు మండలంలో గాంధీ అంతా తానై చక్రం తిప్పారు. రాష్ట్ర విభజన తరువాత కాంగ్రెస్ పార్టీని వీడి వైసిపిలోకి చేరారు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ కోసం జగన్మోహన్‌రెడ్డిని అప్పట్లో కలిశారు. కొన్ని కారణాలు వల్ల టిక్కెట్ రాలేదు. గడచిన మండల పరిషత్ ప్రాదేశిక ఎన్నికల్లో గాంధీ భార్య సువ్వారి దివ్య తాడివలస నుంచి ఎంపిటిసిగా గెలుపొందారు. పొందూరు ఎంపిపి పీఠం కావాలని స్పీకర్‌ను కోరినా ఎంపిపి పీఠం రాకపోవడంతో రానురానూ గాంధీ దూరమయ్యారు. భవిష్యత్‌లో ఎమ్మెల్యే సీటుకు పోటీగా తయారవుతారన్న కారణంతోనే ఎంపిపి పదవి ఇవ్వకుండా రాజకీయంగా అణచివేశారని గాంధీ వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే విద్యాధికుడు, మున్సిపాలిటీకి చెందిన చింతాడ రవికుమార్ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న ప్రజాసేవ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఆయన అనుచరులతో కలిసి పరివర్తన ట్రస్టు ద్వారా పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆమదాలవలస మండలానికి చెందిన కోట గోవిందరావు భార్య కృష్ణకుమారి కలివరం ప్రాదేశికం నుంచి పోటీ చేశారు. ఆమె ఆ ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. ఆమెను ఓడించి టిడిపి తరపున పోటీ చేసిన స్పీకర్ వదిన తమ్మినేని భారతిని గెలిపించారని అప్పట్లో గోవిందరావు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ పరిధిలో సుమారు వంద మందికి పైగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ సంస్థల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారంతా ఈ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నట్టు సమాచారం. బూర్జ మండలంలో ఎంపిపి పదవిని ఆశించిన మండల నాయకుడు కుటుంబానికి ఆ పదవి దక్కకుండా చేయడంతో.. ఆ నేత తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. సరుబుజ్జిలి మండలానికి చెందిన వైసిపి నాయకులూ అదేబాటలో ఉన్నట్లు తెలుస్తోంది. కానీ, ఇప్పటికిప్పుడు బయటపడితే లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని ఎవరూ ముందుకు రావడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. వ్యతిరేకత నాయకుల మధ్య అనైక్యత ఎటువైపు దారితీస్తుందో వేచి చూడాల్సిందే!

మాట్లాడుతున్న చింతాడ రవి

కూన రవి అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం
చింతాడ రవికుమార్ సవాల్

ప్రజాశక్తి- ఆమదాలవలస

జిల్లా టిడిపి అధ్యక్షుడు కూన రవికుమార్ అవినీతి, అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమేనని జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షుడు, వైసిపి నాయకుడు చింతాడ రవికుమార్ సవాల్ విసిరారు. పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. 2009లో బలమైన టిడిపి పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి మండలంలోని అక్కులపేటలోని బూత్‌లో ఒక ఓటు సంపాదించలేదన్నారు. పొందూరు మండలంలోని దల్లవలసలో ఎంపిటిసిగా పోటీ చేసి ఓటమిపాలైన కూన స్థాయి ఏమిటో గుర్తెరగాలని విమర్శించారు. శాసనసభ ఎన్నికల్లో మూడుసార్లు పోటీ చేసి రెండు సార్లు ఓటమిపాలయ్యారని గుర్తు చేశారు. ఓటమి ఎరుగని నేత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి రవికుమార్‌కు లేదన్నారు. రవికుమార్ బహిరంగ చర్చకు రాకపోతే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ఇసుకాసురుడు, భూ కబ్జాదారుడు అని ప్రచారం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కెప్టెన్ పైడి రామారావు, కె.ఈశ్వరరావు, జి.భాస్కరరావు, బి.రామ్మోహన్, చింతాడ రాఘవేంద్రరావు, పుచ్చ రాజారావు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ అధికారులు

సిసి రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి- పొందూరు

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ ఆదేశాలతో మండలంలోని చిన్నబొడ్డేపల్లిలో సిసి రహదారి నిర్మాణాన్ని అధికారులు చేపట్టారు. ఇటీవల ఆయన స్వగ్రామం చిన్నబొడ్డేపల్లిని సందర్శించగా, గ్రామంలోని దుప్పలవారి వీధిలో వివాదం కారణంగా సిసి రహదారి నిర్మించలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంకటరమణ స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రూ.6.50 లక్షలతో సిసి రహదారి నిర్మాణ పనులను సర్పంచ్ ప్రతినిధి బొడ్డేపల్లి రమణ చేపట్టారు. ఈ రోడ్డు పనులను పంచాయతీరాజ్ ఎస్‌ఇ వి.ఎస్.ఎన్.మూర్తి, ఇఇ గిరిధర్, డిఇ సూర్యప్రకాష్, ఎఇ సత్యనారాయణలు పరిశీలించారు. సిసి రహదారి నిర్మాణం చేపట్టడంతో గ్రామస్థులు వెంకరటమణకు కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలను నాటుతున్న నరసింహమూర్తి

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ఇచ్ఛాపురం : మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, అందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఆలియన్స్‌క్లబ్ ప్రతినిధులు ఎల్.నరసింహమూర్తి అన్నారు. పట్టణంలోని సురంగి రాజా క్రీడా మైదానంలో అలియాన్స్ క్లబ్ ప్రతినిధులు ఆదివారం మొక్కలు నాటారు. నిత్యం వందల మంది క్రీడాకారులు, వాకర్స్, వృద్ధులు వచ్చే ఈ క్రీడా మైదానం ఆహ్లాదకరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ మొక్కలను నాటామని తెలిపారు. కార్యక్రమంలో తిప్పన లక్ష్మణరెడ్డి, ఉమా శంకర్‌రెడ్డి, సత్తమయ్య, గోపీనాథ్‌రెడ్డి, నరసింహమూర్తి, బుజ్జి, యోగి పాల్గొన్నారు.

బోరు పనులను పరిశీలిస్తున్న రామారావు

ఎంపీ నిధులతో బోరు నిర్మాణం

ప్రజాశక్తి- కంచిలి

మండలంలోని ఎమ్మెస్ పల్లిలో ఎంపీ నిధులు రూ.6 లక్షలతో ఆదివారం పనులు ప్రారంభించారు. టిడిపి మండల కార్యదర్శి మాదిన రామారావు ఆధ్వర్యాన ఈ పగలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి కల్పనకు ఎంపీ రామ్మోహన్‌నాయుడు నిధులు అధికంగా మంజూరు చేస్తున్నారని తెలిపారు. నిధులు మంజూరు చేసేందుకు సహకరించిన ఎమ్మెల్యే అశోక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, పురుషోత్తం, శ్రీకాంత్, భాస్కర్, రమేష్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

29న ర్యాలీ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోయ, వాల్మీకి, ఒడ్డి ఒరియా, నకిలీ బెంతు ఒరియాలను ఎస్‌టి జాబితాలో చేర్చేలా తీసుకొచ్చిన 52 జిఒను తక్షణమే రద్దు చేయాలని ఆదివాసీ సంఘాల మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టెక్కలిలో పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఐకాస ఆధ్వర్యాన ఈ నెల 29న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ శాంతియు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. డివిజన్‌లోని ఆదివాసీలు పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నడిపింటి నాగరాజు, పెద్దింటి నేపాల్, హరిపురం ఆనందరావు, అప్పలనాయుడు, బి.సింహచలం, ఐకాస సభ్యులు రమణమూర్తి పాల్గొన్నారు.

22న...

కొత్తూరు : బోయి, వాల్మీకి, వడ్డీలను గిరిజనులుగా పరిగణించాలని తీసుకొచ్చిన 52 జిఒ రద్దుకు మద్దతు పలకాలని ఆదివాసీ నాయకులు కోరారు. ఈ మేరకు పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు, ఎల్ఎన్‌పేట మండలాల నుంచి పలువురు ఆదివాసీలు ఎంపిపి సవర ఆధ్వర్యాన నియోజకవర్గ నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఇంటికి ఆదివారం వెళ్లారు. ఈ నెల 22న పాతపట్నం తహశీల్దార్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని, మద్దతు ఇవ్వాలని కోరారు. కలిసిన వారిలో గిరిజన సర్పంచ్ పెద్దింటి కృష్ణమూర్తి, నిమ్మక రామకృష్ణ, సవర విజయ్, లోతయ్య, పాలకొండ సిమ్మయ్య, కురంగి మల్లేష్, సవర మసయ్య, బుద్ధయ్య, లింగరాజు, సింహాద్రి ఉన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆదివాసీలు

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి నీలవేణి

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి అన్నారు. మండల పరిషత్ నిధులు రూ.10 లక్షలతో మండల కాంప్లెక్స్‌లో సిసి రోడ్డు పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యవస్థ ఏర్పడిన నుంచి ఎటువంటి అభివృద్ధికి నోచుకోని మండల కాంప్లెక్స్‌లో పనులు శరవేగంగా అవుతున్నాయని అన్నారు. మండల కాంప్లెక్స్‌ను సర్వాంగ సుందరంగా తయారు చేయాలనే సంకల్పంతో తిత్లీ తుపాను సమయం నుంచి కాంప్లెక్స్‌లో విరిగి పడిన చెట్ల వ్యర్థాలను శుభ్రం చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, మండల అధ్యక్షుడు పి.గురయ్యానాయుడు, ఎంపిటిసి ప్రతినిధి బమ్మిడి మోహనరావు, అనంతగిరి ఎంపిటిసి యు.కామేశ్వరరావు, వైస్ ఎంపిపి వంక రాజు, మామిడి గోపి, జి. విశ్వనాథం పాల్గొన్నారు.

మంత్రి పరామర్శ

పలాస : పరామర్శిస్తున్న మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గకు చెందిన సిహెచ్.శ్యామలరావు ఇటీవల సంభవించిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మృతుడు కుటుంబ సభ్యులను ఆదివారం బానికి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా మృతుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్లా గిరిబాబు, పలాస ప్రభుత్వాస్పత్రి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, వార్డు కౌన్సిలర్ బల్లా రేవతిశ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సాయికుమార్...

ఇచ్ఛాపురం : పట్టణంలోని ఆరో వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పరపటి కోటేశ్వరరావు సోదరుడు నాగారాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వైసిపి సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆదివారం పరామర్శించారు. గిలాయివీధిలో నివాసం ఉంటున్న కోటేశ్వరరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పిలక సంతు, చాట్ల తులసీదాసురెడ్డి, బలివాడ ప్రకాష్ పట్నాయక్, ఉప్పాడ రాజారెడ్డి, కె.మోహనరావు, ఆశి పురుషోత్తం, చిట్టిబాబు, సాలిన ఢిల్లీరావు, కోగయ్యరెడ్డి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న సాయిరాజ్

నేడు బైక్ వేలం

సోంపేట : స్థానిక స్పెషల్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయం వద్ద సోమవారం ద్విచక్ర వాహనం వేలం నిర్వహించనున్నట్లు అధికారి వెంకటప్ప నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సారా కేసులో పట్టుబడిన ద్విచక్ర వాహనాన్ని వేలం వేయనన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు తమ ఆధార్ కార్డు పట్టుకొని వచ్చి వేలం పాటలో పాల్గొవాలని కోరారు.

పరామర్శిస్తున్న నాయకులు

చిన్నారులకు పరామర్శ

ప్రజాశక్తి బూర్జ

మండలంలోని అల్లిన పాఠశాలలో శనివారం ఓ రకమైన పళ్లు తిని అస్వస్థతకు గురై పాలకొండ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపిపి కర్నేన దీప, జెడ్‌పిటిసి బి.రామారావు ఆదివారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. విద్యార్థులకు ఏ అవసరమున్నా తాము ఉన్నామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. వీరితో పాటు సర్పంచ్ ప్రతినిధి జడ్డు మహేశ్వరరావు, జడ్డు రామానంద్, గేదెల శ్రీరామ్మూర్తి, హెచ్ఎం విజయ్ భాస్కరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇసుక లారీలతో పొంచి ఉన్న ప్రమాదం

నిలిచిన లారీలు

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని కొల్లివలస కూడలిలో ఇసుక లారీలు వల్ల ఆదివారం సాయంత్రం ట్రాఫిక్ జామైంది. రోజూ వందల సంఖ్యలో సంతకటి మండలం నుంచి నారాయణపురం ఆనకట్టపై నుంచి కొల్లివలస నుంచి ఇటు విశాఖపట్నం, అటు ఒడిశా, అంతర్ జిల్లాలకు ఇసుక అధికంగా రవాణా అవుతుంది. రోజూ ప్రతి నిముషానికీ కొల్లివలస కూడలి వద్ద వాహనాలు అధికంగా రావడంతో ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో ప్రయాణికులు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 20 చక్రాలు లారీలతో పాటు పెద్దపెద్ద వాహనాలు వస్తున్నాయి. అనునిత్యం శ్రీకాకుళం, ఆమదాలవలస, పాలకొండ పట్టణ ప్రాంతాలకు వందల మంది విద్యార్థులు ఆ కూడలి మీదుగా వెళ్తుంటారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించాలని మండల వాసులు కోరుతున్నారు.

శాంతారావుకు 'గురు' పురస్కారం

ప్రజాశక్తి- నరసన్నపేట

నరసన్నపేటలోని ఎం.ఎల్.ఆర్.నాయుడు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేమకోటి శాంతారావు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం గురు పురస్కారానికి ఇటీవల ఎంపికయ్యారు. జాతీయస్థాయి విద్యారంగంలో ఈయన సాధించిన విజయాలు, విద్యార్థులకు అందిస్తున్న సేవలకు 2022 సంవత్సరానికి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు డాక్టర్ చివుకుల హనుమంతరావు ఛారిటబుల్ ట్రస్టుకు చెందిన సుగుణ సైన్స్ అకాడమి కార్యదర్శి పత్రి వేణుగోపాల్ శుక్రవారం ఉత్తర్వులు పంపారు. గుంటూరులోని మాజేటి గురవయ్య కళాశాల ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కాంతారావు గురు పురస్కారాన్ని అందుకున్నారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ముద్దాడ బాల భూపాలనాయుడు తెలిపారు. ఈ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా ఆయనకు కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

పురస్కారాన్ని అందుకుంటున్న కాంతారావు

సేవా సమితి చేయూత

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలో చీడిపాలెంకు చెందిన సవర కుమారికి సిక్కోలు ఉద్యానం సేవా సమితి సభ్యులు రూ.పది వేలు ఆర్థికసాయం ఆదివారం అందించారు. ఈమె భర్త ఇటీవల మృతి చెందడంతో ఇద్దరు పిల్లలతో పోషన భారమైంది. ఈ విషయం తెలుసుకున్న సేవా సమితి ఆమె కష్టాన్ని గుర్తించి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు సభ్యులు ముందుకొచ్చారు. కార్యక్రమంలో సమితి సభ్యులు ఉదయ్‌కుమార్, శరత్‌కుమార్‌రెడ్డి, తిరుపతి, వసంత్, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

పట్టణంలో బైక్ ర్యాలీ

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

కోటబొమ్మాళిలో సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యాన ప్రధాన వీధుల్లో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. యువజన దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం, సోంపేట, కోటబొమ్మాళి గ్రామాలకు చెందిన సత్యసాయి సేవా సంస్థలు, యువజన విభాగం ఆధ్వర్యాన భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గ్రామ పెద్దలు బోయిన రమేష్, సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షులు వై.లింగరాజు, యూత్ ప్రసిడెంట్ శ్రీకాంత్, కోటబొమ్మాళి యువత అనాదిగుప్తా, ఎస్.నాగేశ్వరావు, కె.సాయిరాం, కె.ప్రతాప్, ఎస్.రాజు పాల్గొన్నారు.

దగ్ధమైన సామగ్రి

తొమ్మిది ఇళ్లు దగ్ధం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలో ఎగువబందపల్లి గిరిజన గ్రామంలో శనివారం అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో తొమ్మిది ఇళ్లు దగ్ధమయ్యాయి. చందనగిరి ధనలక్ష్మి పురిపాకలో గ్యాస్ లీకేజీ కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ అగ్నిప్రమాదంలో సిహెచ్.పోలయ్య, లక్ష్మీనారాయణ, చిన్నమ్మి, పి.రామారావు, ఆదమ్మ, బి.గౌరీష్, ఎన్.మహాలక్ష్మి, శాంతమ్మలకు చెందిన పురిపాకలు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో నిల్వ చేసుకున్న ఆహార ధాన్యాలు, దుస్తులు, విలువైన పత్రాలు, వస్తువులు, విద్యుత్ మీటర్లు అగ్ని ఆహుతయ్యాయి. టెక్కలి నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. సంఘటన స్థలాన్ని ఆదివారం స్థానిక రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. సర్వం కాలిపోవడంతో వీధిన పడ్డామని బాధితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.

వైభవంగా ఆదిత్యుని కళ్యాణం

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణస్వామి కళ్యాణం ఆలయ ప్రాంగణంలోని అనివేటి మండపంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. కార్తీక బహుళ ఏకాదశిని పురస్కరించుకుని ఉషా, చాయ, పద్మినీ సమేతుడైన స్వామివారి ఉత్సవ మూర్తులకు ఈ కళ్యాణం నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ పర్యవేక్షించారు. ఆలయ ఇఒ వి.హరిసూర్యప్రకాష్‌తో పాటు ఆలయ అర్చకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

సోంపేట: మండలంలోని మామిడిపల్లికి చెందిన మహాత్మ యువజన సంఘం ఆధ్వర్యాన యాచకులకు ఆదివారం దుప్పట్ల పంపిణీ చేపట్టారు. సంఘ వ్యవస్థాపకుడు, సర్పంచ్ పాతిన శేషగిరి, సభ్యులు ఈశ్వరరావు, సింహాచలం తదితరులు సోంపేట, మందస, పలాస రైల్వే స్టేషన్లో భిక్షాటన చేసుకుంటున్న యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో వారు ఇబ్బందులు పడకుండా ఈ కార్యక్రమం చేసినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు దొరబాబు, నాని, కృష్ణారావు, ధర్మారావు, జయరాం, జగదీష్ పాల్గొన్నారు.

దుప్పట్లను పంపిణీ చేస్తున్న సంఘ సభ్యులు

ఆనంద్‌కు నగదు అందిస్తున్న శేఖర్

ఆనంద్‌కు ఎస్‌జిఎఫ్ అండ

ప్రజాశక్తి- కవిటి

జీర్ణకోశ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కవిటికి చెందిన పొల్లాయి ఆనంద్‌కు ఎస్‌జిఎఫ్ స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. ఆదివారం గ్రామానికి చేరుకున్న సభ్యులు దట్టి మహేష్, శ్యామ్, సునీల్ తదితరులు మండల కో-ఆప్షన్ మెంబర్ పాండవ శేఖర్ చేతులు మీదుగా ఆనంద్‌కు రూ.7 వేలు అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ఆనంద్‌కు దాతలు ఉదారంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరింగి మధు, పొల్లాయి ఉమ, పొల్లాయి లోకనాథం, బి.జె.శ్రీను, గుడియా రఘు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న గోవిందరావు

'ఎంజిఆర్' ఆర్థికసాయం

ప్రజాశక్తి- కొత్తూరు

సేవ చేసేందుకే రాజకీయంలోకి వచ్చానని, పేదరికంలో పుట్టి, జీవితం చదివి వచ్చానని సామాజిక వేత్త, టిడిపి నాయకులు మామిడి గోవిందరావు అన్నారు. మండలంలోని జోగిపాడు అయ్యప్ప స్వాములు, గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆదివారం గ్రామానికి వెళ్లారు. అనంతరం సన్నిధానం అభివృద్ధికి రూ.50 వేలు ఆర్థిక వితరణ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు ఎవరికైనా విద్య, వైద్యం, అత్యవసర పరిస్థితుల్లో సహాయం కావాలన్నా తనని సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో ఆరుబోలు దశరథ, పిండి వెంకట రామారావు, వావిలపల్లి వెంకటరావు, కోడూరు రామారావుస్వామి, బిల్లింగి భాస్కరరావు పాల్గొన్నారు.